క్లుప్తంగా

బూర్గుపల్లి వాసికి సేవారత్న పురస్కారం



సేవారత్న పురస్కారం అందుకుంటున్న బూర్గుపల్లి రమేష్

రాజాపేట: మండలంలోని బూర్గుపల్లి గ్రామానికి చెందిన దివ్యాంగ నాయకుడు, తెలంగాణ వికలాంగుల హక్కుల సాధన సమితి రాజాపేట మండల అధ్యక్షుడు ఇప్పల రమేష్ సేవారత్న పురస్కారం అందుకున్నారు. రమేష్ చేసిన సామాజిక సేవా కార్యక్రమాలను గుర్తించి తెలంగాణ వికలాంగుల సాధన సమితి ఆధ్వర్యంలో హైదరాబాద్ రవీంద్ర భారతిలో మంగళవారం వికలాంగుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు గుత్తికొండ కిరణ్ ఈ పురస్కారం అందజేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కనకబోయిన నాగరాజు, మెరుగు శివ, బండ జగన్, పొన్నం ప్రసాద్, గొల్ల నాగరాజు, దీప్తి, గీతాంజలి, సుమిత్ర, ఆనంద్, డాక్టర్ విజయ భాస్కర్, సుధారాణి, రత్నప్రభ, వేణు, లక్ష్మి, కవిత, విజయలక్ష్మి పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత



పడి పూజలో పాల్గొని పూజలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్య

ఆలేరురూరల్ : ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత కలుగుతుందని మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్యగౌడ్ అన్నారు. మంగళవారం పట్టణ కేంద్రంలోని శ్రీహరిహరిపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో నిర్వహించిన పడి పూజలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ శంకరయ్య, బీఆర్ఎస్ నాయకులు పుట్ట మల్లేషం, దూడల యాదగిరి, బేతిరాములు, పత్తి వెంకటేష్, సీస రాజేష్, రామకృష్ణ, మధు, జూకంటి ఉప్పలయ్య, ఎండీ.ఫయాజ్ పాల్గొన్నారు.

వ్యవసాయ కూలీలకు ఏడాదికి రూ.12 వేలు ఇవ్వాలి

వలిగొండ : వ్యవసాయ కూలీలకు ఏడాదికి రూ.12 వేలు ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సిర్పంగి స్వామి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో సీపీఎం పట్టణ కార్యదర్శి గర్దాస్ నర్సింహ, దొడ్డి భిక్షపతి, కొండే కిష్టయ్య, గరుదాసు నర్సింహ, కూర శ్రీనివాస్, నానాచర్ల రమేష్, కొండూరు సత్తయ్య పాల్గొన్నారు.

ఆకట్టుకున్న వైజ్ఞానిక ప్రదర్శనలు



వైజ్ఞానిక ప్రదర్శనను తిలకిస్తున్న గ్రామస్తులు

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని పెద్దరావులపల్లి గ్రామంలో బీబీనగర్ కిడ్స్ కింగ్‌డమ్ గ్రామర్ హైస్కూల్ ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటు చేసిన వైజ్ఞానిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా కరస్పాండెంట్ కేవీ మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు ఆరోగ్యం, పౌష్టికాహారంపై అవగాహన కల్పించేందుకే ఊరూరా ఆరోగ్య సమ్మేళనాల పేరిట వైజ్ఞానిక ప్రదర్శనలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మట్ట బాలమణి సుదర్శన్, కొండల్‌రెడ్డి, చేగూరి ప్రభాకర్, జడల శివ, ఉపాధ్యాయులు మోహన్‌దాస్, షర్మిలా, విమల, హరిత పాల్గొన్నారు.

కంది సాగుతో అధిక లాభాలు

యాదగిరిగుట్ట రూరల్: రైతులు కంది సాగుతో అధిక లాభాలు పొందవచ్చని జిల్లా వ్యవసాయాధికారి గోపాల్ అన్నారు. యాదగిరిగుట్ట మండలంలోని రామాజీపేట గ్రామంలో మంగళవారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలో కంది పంటను పరిశీలించారు. కోత కోసే సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఆయన వెంట ఏఈఓ భవ్యత, రైతులు ఉన్నారు.

గొర్రెల అపహరణ

భువనగిరిటౌన్: భువనగిరి మున్సిపాలిటీ పరిధిలోని సింగన్నగూడెం సమీపంలో గల గొర్రెల మంద నుంచి గుర్తుతెలియని వ్యక్తులు బుధవారం గొర్రెలను ఎత్తుకెళ్లారు. సుమారు రూ.1.50లక్షల నష్టం వాటిల్లిందని బాధితుడు కుమ్మల నరసింహ వాపోయాడు. పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపాడు.

ఆర్థికసాయం అందజేత

మోత్కూరు : మున్సిపాలిటీ పరిధిలోని కొండాపురం గ్రామానికి చెందిన బీసు వెంకటయ్య (62) అనారోగ్యంతో మృతి చెందాడు. మంగళవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు వెంకటయ్య మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. రూ.5 వేల ఆర్థికసాయం అందజేశారు. ఆయన వెంట మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎండీ.సమీర్, జినుకల కనకయ్య, మెంట నగేష్, కారుపోతుల వెంకన్న పాల్గొన్నారు.

న్యూ ఇయర్ సందడి

జిల్లా వ్యాప్తంగా మంగళవారం న్యూఇయర్ సందడి నెలకొంది. భువనగిరి పట్టణంలోని బేకరీలు, మాంసం, మద్యం దుకాణాలు, బిర్యానికి సెంటర్ల వద్ద జనం బారులుదీరారు. ఇళ్ల ముందు ముగ్గులు వేయడానికి మహిళలు రంగులు కొనుగోలు చేశారు.

– భువనగిరి టౌన్



కేక్‌లు కొనుగోలు చేస్తున్న యువత



రంగులు కొనుగోలు చేస్తున్న మహిళలు



న్యూ ఇయర్ వేడుకల్లో కేరింతలు కొడుతున్న విద్యార్థినులు

నాణ్యమైన భోజనం అందించాలి

ఆత్మకూరు(ఎం): విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని డీఆర్‌డీఓ టి. నాగిరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని పల్లెర్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. పాఠశాల ఆవరణలో గల నర్సరీని పరిశీలించారు. ఆయన వెంట ఎంపీడీఓ రాములు నాయక్, ఏపీఓ బి. రమేష్, పంచాయతీ కార్యదర్శి నరేష్, ఫీల్డ్ అసిస్టెంట్ గుర్రం సురేష్ తదితరులు పాల్గొన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకాన్ని మంగళవారం తహసీల్దార్ వి. రవికుమార్ మంగళవారం పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఆయన వెంట ప్రధానోపాధ్యాయులు కొత్త మహదేవరెడ్డి, ఆర్ఐ వెంకటేశ్వర్లు ఉన్నారు.



ఆత్మకూరు(ఎం): పల్లెర్లలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న డీఆర్‌డీఓ నాగిరెడ్డి

మెనూ పక్కాగా అమలు చేయాలి

గుండాల: విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజన మెనూ పక్కాగా అమలుచేయాలని డీఈఓ సత్యనారాయణ సూచించారు. మంగళవారం గుండాల మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఆయన మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వంట సరుకులు, వంట చేసే ప్రదేశాన్ని పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. తరగతి గదిలో ఉపాధ్యాయుల బోధన తీరును పరిశీలించారు. అదే విధంగా సీతారాంపురం జెడ్పీ ఉన్నత పాఠశాలలో మండల ప్రత్యేకాధికారి బి.విష్ణువర్ధన్‌రెడ్డి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో తహసీల్దార్ జలకుమారి బస చేశారు. ఆయా కార్యక్రమాల్లో ప్రధానోపాధ్యాయురాలు చంద్రకళతో పాటు డిప్యూటీ తహసీల్దార్ నీలిమ, ఎంఆర్ఐ అనసూయ తదితరులున్నారు.

మధ్యాహ్న భోజనంలో మెనూ పాటించాలి

బొమ్మలరామారం : మధ్యాహ్న భోజనంలో మెనూ పాటించాలని భువనగిరి ఆర్డీఓ కృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని చీకటిమామిడి గ్రామంలోని జెడ్పీ హైస్కూల్‌లో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలసి భోజనం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు హెల్ప్‌లైన్ నంబర్లపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఆయన వెంట మండల రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

రామన్నపేట : మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అందించాలని ఎంపీడీఓ బి.యాకుబ్‌నాయక్ అన్నారు. మంగళవారం మండలంలోని ఇస్కిళ్ల గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనం పరిశీలించారు. విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ఆయనవెంట ప్రధానోపాధ్యాయుడు కె.శ్రీనివాస్, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

మధ్యాహ్న భోజనం తనిఖీ

మోత్కూరు : మున్సిపాలిటీ పరిధిలోని కొండగడప ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని మంగళవారం జిల్లా ఇరిగేషన్ అధికారి నర్సింహ పరిశీలించారు. ఉపాధ్యాయులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, రాములు, శ్యామల పాల్గొన్నారు.



మోత్కూరు : కొండగడప ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న అధికారులు

రాజాపేట : మండలంలోని రఘునాథపురం గ్రామ ఉన్నత పాఠశాలలో మండల ప్రత్యేకాధికారి శ్యాంసుందర్ మంగళవారం మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రదానోపాధ్యాయులు మనోజ్‌కుమార్, గ్రామ పంచాయతీ కార్యదర్శి పవన్, ఉపాధ్యాయుల పాల్గొన్నారు.

వలిగొండ : మెనూ ప్రకారం భోజనం అందించాలని తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని టేకులసోమారంలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఆయన వెంటన పలువురు రెవెన్యూ అధికారులు, ఉపాధ్యాయులు ఉన్నారు.



బొమ్మలరామారం : విద్యార్థులతో కలసి భోజనం చేస్తున్న ఆర్డీఓ కృష్ణారెడ్డి



రామన్నపేట : ఇస్కిళ్లలో విద్యార్థులతో కలసి భోజనం చేస్తున్న ఎంపీడీఓ యాకుబ్‌నాయక్



వలిగొండ: టేకులసోమారం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న తహసీల్దార్

ప్రమాదాల నివారణకు తక్షణ చర్యలు

- భువనగిరి ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌రెడ్డి

భూదాన్‌పోచంపల్లి: మండలంలోని జలాల్‌పురం చెరువు కట్ట వద్ద ప్రమాదాల నివారణకు తక్షణ చర్యలు చేపట్టనున్నామని, ఈ నెల రెండో వారంలో పనులు ప్రారంభిస్తామని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన ఆర్‌అండ్‌బీ డీఈ సుగంధర్, ఏఈ లింగయ్యతో కలిసి జలాల్‌పురం చెరువు కట్టను సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఇటీవల ఐదుగురు యువకులు చెరువులో పడి మృత్యువాత పడిన నేపథ్యంలో ప్రమాదాల నివారణకు చేపట్టాల్సిన చర్యలపై కలెక్టర్, సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. 20 లక్షల నిధులు మంజూరు చేయించామని తెలిపారు. రంబుల్ స్ట్రిప్స్, మెటల్ బారికేడ్స్, రెగ్యులేటరీ బోర్డులు, రోడ్స్ స్టంట్, బ్లింకింగ్ లైట్లు, సైన్ బోర్డులు ఏర్పాటు చేయనున్నారని తెలిపారు. రూ.1.10 కోట్ల వ్యయంతో మోడల్‌స్కూల్ వరకు రోడ్డు, బస్‌స్టాప్ మంజూరైందన్నారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ..

దంతూర్ గ్రామంలో అనారోగ్యంతో మృతిచెందిన మాజీ ఉపసర్పంచ్ జమ్ము శంకరయ్య, జిబ్లక్‌పల్లి గ్రామశాఖ అధ్యక్షుడు నర్సింహ తండ్రి పగుడాల సత్తయ్య కుటుంబంతో పాటు అనారోగ్యంతో బాధపడుతున్న కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మాకోలు మల్లయ్యను ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి పరామర్శించారు. ఆయన వెంట మండల, పట్టణ అధ్యక్షులు పాక మల్లేశ్‌యాదవ్, భారత లవకుమార్, సామ మధుసూధన్‌రెడ్డి, కళ్లెం రాఘవరెడ్డి, మర్రి నర్సింహారెడ్డి, తడక రమేష్, సామ మోహన్‌రెడ్డి, కొట్టం కరుణాకర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, గోరంటి శ్రీనివాస్‌రెడ్డి, తోట శ్రీనివాస్, పక్కీరు నర్సిరెడ్డి, పక్కీరు మల్లారెడ్డి, కాసుల అంజయ్య ఉన్నారు.



జలాల్‌పురంలో చెరువు కట్టను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

కొనసాగుతున్న సమగ్ర శిక్షా ఉద్యోగుల నిరసన

భువనగిరిటౌన్ : తమ సమస్యలు పరిష్కరించాలని సమగ్ర శిక్షా ఉద్యోగులు చేపట్టిన సమ్మె మంగళవారం కొనసాగింది. ఈ సందర్భంగా సమగ్ర శిక్షా ఉద్యోగులు భజనలు చేస్తూ తమ నిరసనను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్ష, కార్యదర్శులు పాండరి ,తిరుపతి, నాగార్జున, కవిత, మోహనా చారి, బొల్లేపల్లి స్వామి పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి జూడో పోటీల్లో సాక్షికి సిల్వర్ మెడల్

మోత్కూరు: కరీంనగర్, రాజనాల స్పోర్ట్స్ స్కూల్‌లో ఈ నెల 28, 29 తేదీల్లో రాష్ట్ర జూడో అసోసియేషన్ నిర్వహించిన రాష్ట్ర స్థాయి జూడో పోటీల్లో మోత్కూరులోని సాయి చైతన్య పాఠశాలకు చెందిన విద్యార్థిని సాక్షి సబ్ జూనియర్ విభాగంలో సిల్వర్ మెడల్ సాధించింది. ఈమేరకు కరాటే, జూడో కోచ్ వెంకట్ మంగళవారం తెలిపారు. విద్యార్థిని పాఠశాల ప్రిన్సిపాల్ రవీందర్‌రెడ్డి, కరస్పాండెంట్ కవిత అభినందించారు.

వాహనాల తనిఖీ



భువనగిరిలో మంగళవారం రాత్రి డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహిస్తున్న పోలీసులు



ఆలేరులో డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహిస్తున్న ఎస్సై రజనీకర్

న్యూఇయర్ క్యాలెండర్, డైరీల ఆవిష్కరణ



మోత్కూరు : న్యూఇయర్ క్యాలెండర్, డైరీ ఆవిష్కరిస్తున్న పీఆర్‌టీయూ నాయకులు

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో మంగళవారం పీఆర్‌టీయూ ఆధ్వర్యంలో రూపొందించిన న్యూ ఇయర్ క్యాలెండర్‌ను పీఆర్‌టీయూ రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్, ఎంఈఓ తీపిరెడ్డి గోపాల్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ పీఆర్సీకి సంబంధించిన నివేదికను వెంటనే ప్రభుత్వం తెప్పించుకొని ఉద్యోగులందరికీ పీఆర్‌సీని అమలు చేయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డి.వెంకటయ్య, రాంప్రసాద్, బత్తిని రామకృష్ణ, ఆర్.రవీందర్‌రెడ్డి, అరవిందరాయుడు, బండారు మల్లయ్య, శ్రీనివాసరావు, గాదె వెంకటేశ్వర్లు, కడారి నర్సయ్య, మర్రి జయశ్రీ, స్వప్న, కవిత, శశికుమార్, అశోక్, శ్రీనివాస్, అంజయ్య, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.


ఆలేరురూరల్ : రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆలేరు యూనిట్ ఆధ్వర్యంలో రూపొందించి నూతన సంవత్సర క్యాలెండర్, డైరీని 2025 నూతన క్యాలెండర్, డైరీని మంగళవారం ఆ సంఘం సభ్యులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో చింతకింది మల్లయ్య, పరిగెల రాములు, మల్లేశం, నరసింహారెడ్డి, తోట మల్లయ్య, రామనర్సయ్య, సుధాకర్‌రెడ్డి, ఆరుట్ల మహేందర్‌రెడ్డి, జగన్మోహన్, సత్తయ్య, బాలనర్సయ్య, రాజిరెడ్డి పాల్గొన్నారు.

చౌటుప్పల్ : ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర డైరీ, క్యాలెండర్లను మంగళవారం పట్టణ కేంద్రంలోని సబ్ ట్రెజరీ కార్యాలయంలో ఏటీఓ కృష్ణమోహన్, ఎస్‌టీఓ శ్రీనివాస్‌లు ఆవిష్కరించారు. కార్యక్రమంలో ప్రతినిధులు లింగా అరుణమ్మ, దాసరి అంజయ్య, అవ్వారు గోవర్ధన్, సత్తయ్య, లక్ష్మయ్య, యాదయ్య, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : పట్టణకేంద్రలోని శ్రీ మార్కండేశ్వరస్వామి దేవాలయంలో మంగళవారం పద్మశాలీ మహాజన సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను మహాజన సంఘం అధ్యక్షుడు సీత శ్రీరాములు, మార్కండేశ్వర స్వామి దేవాలయ చైర్మన్ సీత సత్యనారాయణ ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు భోగ నర్సింహ, అంకం మురళి, ప్రధానకార్యదర్శి భారత బాలరత్నం, సహాయకార్యదర్శి కడవేరు చంద్రమౌళి, కోశాధికారి సంగెం చంద్రయ్య, అంకం యాదగిరి, రాపోలు శ్రీనివాస్, అంకం పాండు, ముస్కూరి నర్సింహ, సూరెపల్లి రవీందర్, గంజి అంజయ్య, పాండు, అంజమ్మ పాల్గొన్నారు.

ప్యాకెట్ క్యాలెండర్ ఆవిష్కరణ

భువనగిరిటౌన్ : ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ ఆధ్వర్యంలో రూపొందించిన ప్యాకెట్ క్యాలెండర్‌ను మంగళవారం భువనగిరి బార్ అసోసియేషన్ కార్యాలయం ఎదుట మంగళవారం ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సమావేశంలో భువనగిరి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు, బబ్బూరి హరినాథ్, ఆల్ ఇండియా లాయర్స్, ఐలు జిల్లా అధ్యక్షుడు మామిడి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ రాజ్యాంగాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కల్లూరి రవీందర్ రెడ్డి, విజయభాస్కర్ రెడ్డి, నక్కల మల్లేశం వారల నర్సిరెడ్డి, బొబ్బల కేశవరెడ్డి,నిసంగి విద్యాసాగర్, పాశం శ్రీధర్ ఐలు జిల్లా సహాయ కార్యదర్శి బోల్లెపెల్లి కుమార్, సీసా శ్రీనివాస్,చింతల రాజశేఖర్ రెడ్డి, బొడ్డు కిషన్, ఎండీ నిహాల్, గడీల నవీన్ కుమార్, రవికుమార్, పిడుగు ఐలయ్య చింతల రాజు ముద్దసాని చంద్రశేఖర్ రెడ్డి ఐరేని కష్ణ, మహేష్ సురేష్, ప్రసాద్ పాల్గొన్నారు.



భువనగిరిటౌన్ : క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న బార్ అసోసియేషన్ సభ్యులు



ఆలేరురూరల్ : క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న రిటైర్డ్ ఉద్యోగుల సంఘం సభ్యులు



భూదాన్‌పోచంపల్లి : నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

పౌర హక్కులపై అవగాహన అవసరం

వలిగొండ : ప్రతి పౌరుడికి పౌర హక్కులపై అవగాహన అవసరమని ఎంపీడీఓ జితేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని కేర్చుపల్లిలో నిర్వహించిన సివిల్ రైట్స్ డేలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమాన హక్కులను ప్రసాదించిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ పరుశురాం, ఆర్ఐ మనోహర్, పంచాయతీ కార్యదర్శి పావని, పోలీస్ అధికారి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

మోత్కూరు: మండలంలోని ముశిపట్ల గ్రామంలో మంగళవారం పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ దాసరి తిరుమలేష్ మాట్లాడుతూ పౌర హక్కులకు ప్రతిఒక్కరూ తెలుసుకోవాలన్నారు. వివిధ శాఖల అధికారులు పౌర హక్కుల దినోత్సవంలో పాల్గొనకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ గిర్దవార్ దాసరి శ్రీనివాస్, ఎస్సీ బాలికల హాస్టల్ వార్డెన్ రాజాలుబాయి, వెటర్నరీ డాక్టర్ నాగరాజు, మచ్చగిరి, రాజశేఖర్, కొల్లూరి మల్లయ్య, స్వామి, చంద్రయ్య పాల్గొన్నారు.




మాట్లాడుతున్న ఎంపీడీఓ జితేందర్ రెడ్డి

ఆత్మకూరు(ఎం): మండలంలోని తిమ్మాపురం గ్రామంలో మంగళవారం పౌర హక్కుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తిమ్మాపురంలోని ఎస్సీ కాలనీలో నెలకొన్న సమస్యలను పలువురు కాలనీవాసులు అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. కార్యక్రమంలో ఆర్ఐ వెంకటేశ్వర్లు, ఏపీఎం పక్కీరయ్య, సీసీ లోడి భాస్కర్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రాణాలు పోతున్నా పట్టించుకోవడం లేదు

భువనగిరి : రోడ్డు ప్రమాదాల్లో ప్రజల ప్రాణాలు పోతున్నా పట్టించుకోవడం లేదని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్ అన్నారు. పట్టణంలోని బైపాస్ రోడ్డు మార్గంలో ప్రభుత్వ ఐటీఐ కళాశాల సమీపంలో అండర్‌పాస్ నిర్మించాలని పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన దీక్షలో మంగళవారం ఆయన పాల్గొని మాట్లాడారు. అండర్ పాస్ నిర్మాణం లేకపోవడంతో ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని రోడ్డు దాటాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. నిత్యం ఈ మార్గం గుండా వందలాది మంది రాకపోకలు సాగిస్తారని తెలిపారు. దీక్షకు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కొల్పుల అమరేందర్, పలువురు నాయకులు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కమిటి సభ్యుడు కొండముడుగు నర్సింహ, నాయకులు బట్టు రామచంద్రయ్య, బాలరాజు, దాసరి పాండు, వివేకానంద, ఆంజనేయులు, యశీల్‌గౌడ్, జనగాం పాండు, వెంకటేష్, ర్యాకల శ్రీనివాస్, గడ్డం వెంకటేశం, పల్లెర్ల అంజయ్య, పాక జహంగీర్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎండీ జహంగీర్

అంకితభావంతో పనిచేస్తేనే ప్రజల్లో గుర్తింపు

భూదాన్‌పోచంపల్లి : అంకితభావంతో పనిచేసే ఉద్యోగులకు ప్రజల్లో ఎప్పుడూ గుర్తింపు ఉంటుందని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణకేంద్రంలో నిర్వహించిన తహసీల్దార్ మందడి మహేందర్‌రెడ్డి పదవీ విరమణ సన్మాన సభకు ఆయన హాజరై మాట్లాడారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందజేయడంలో అధికారుల పాత్ర మరువలేనిదన్నారు. అనంతరం అడిసల్ కలెక్టర్ (రెవిన్యూ) వీరారెడ్డి, అడిషనల్ కలెక్టర్(స్థానిక సంస్థలు) గంగాధర్ మాట్లాడుతూ ప్రతి ఉద్యోగికి విరమణ తప్పదన్నారు. అనంతరం తహసీల్దార్ దంపతులను శాలువా కప్పి సన్మానించారు. కార్యక్రమంలో భువనగిరి, చౌటుప్పల్ ఆర్డీఓలు ఎం. కృష్ణారెడ్డి, శేఖర్‌రెడ్డి, తెలంగాణ పంచాయతీరాజ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఏపాల సత్యనారాయణరెడ్డి, టీజీఓ రాష్ట్ర కోశాధికారి మందడి ఉపేందర్‌రెడ్డి, తహసీల్దార్లు దేశానాయక్, లాల్ బహదూర్ శాస్త్రి, శ్రీనివాస్‌రెడ్డి, హరికృష్ణ, అంజిరెడ్డి, కృష్ణ, శ్రీనివాసరావు, శ్రీధర్, శ్యామ్‌సుందర్ రెడ్డి, కృష్ణయ్య, కలెక్టరేట్ సూపరింటెండెంట్ శ్రీనివాస్‌రెడ్డి, పీఆర్ డీఈ బండ వెంకటేశ్వర్‌రెడ్డి, డీటీ నాగేశ్వర్‌రావు, ఆర్ఐలు గుత్తా వెంకట్‌రెడ్డి, నర్సింహారెడ్డి, సైదిరెడ్డి, నాయకులు పాక మల్లేశ్, తడక వెంకటేశం, సామ మధుసూధన్‌రెడ్డి, మర్రి నర్సింహారెడ్డి, లవకుమార్ రాఘవరెడ్డి, మన్నెం వెంకట్‌రెడ్డి, పక్కీరు నర్సిరెడ్డి పాల్గొన్నారు.



సన్మానిస్తున్న ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌రెడ్డి, అడిసల్ కలెక్టర్లు వీరారెడ్డి, గంగాధర్

చౌటుప్పల్ : పదవి విరమణ పొందిన పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయురాలు కె.గీతాంజలి మంగళవారం పలువురు ఉపాధ్యాయులు సత్కరించారు. కార్యక్రమంలో ప్రదానోపాధ్యాయుడు కర్నె శివకుమార్, కె.అశోక్‌రెడ్డి, యస్.శోభ, తదితరులు పాల్గొన్నారు.

స్కూటీ పైనుంచి కిందపడి సెక్యూరిటీ గార్డు మృతి

భూదాన్‌పోచంపల్లి: ప్రమాదవశాత్తు స్కూటీ పైనుంచి కిందపడి సెక్యూరిటీ గార్డు మృతిచెందాడు. ఈ ఘటన మంగళవారం సాయంత్రం భూదాన్‌పోచంపల్లి మండలం దేశ్‌ముఖి గ్రామ శివారులో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్‌మెట్‌లో నివాసముంటున్న పాండ్రి ఆనంద్ (33) భూదాన్ పోచంపల్లి మండలం దేశ్‌ముఖిలోని సెయింట్ మేరీస్ ఇంజనీరింగ్ కళాశాలలో గత 8 నెలలుగా సెక్యూరిటీ గార్డుగా విధులు నిర్వర్తిస్తున్నాడు. మంగళవారం సాయంత్రం ఇంటి నుంచి కళాశాలకు డ్యూటీ నిమిత్తం స్కూటీపై వెళ్తుండగా.. దేశ్‌ముఖి గ్రామ శివారులో రోడ్డుపై కంకరరాళ్లు ఉండటంతో స్కూటీ అదుపుతప్పి కిందపడింది. ఈ ప్రమాదంలో ఆనంద్ తలకు తీవ్రగాయాలై అక్కడికక్కడే మృతిచెందాడు. అటుగా వెళ్తున్న వాహనదారులు గమనించి మృతుడి కుటుంబ సభ్యులు, పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పంచనామా నిర్వహించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం భువనగిరి ఏరియా ఆస్పత్రికి తరలించారు. మృతుడి భార్య పాండ్రి అంబిక ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ భాస్కర్‌రెడ్డి తెలిపారు.

రాజ్యాధికారం కోసం బీసీలు ఉద్యమించాలి

మోత్కూరు : బీసీలు రాజ్యాధికారం కోసం ఉద్యమించాలని బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు. బీసీ రిజర్వేషన్ సాధన సమితి సబ్ కమిటీ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను మంగళవారం స్థానిక జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద ఆవిష్కరించారు. కార్యక్రమంలో బీసీ సంఘం రాష్ట్ర నాయకులు అ విశెట్టి అవిలుమల్లు, బయ్యని పిచ్చయ్య, పురుగుల నర్సింహ, గుండగోని నర్సింహ్మా, బీరప్ప, నర్సయ్య, నోముల రమేష్, బొడ్డుపల్లి మైసయ్య, బుర్ర సంతు, దంతూరి మహేష్, పాండు, తండ సత్తయ్య పాల్గొన్నారు.

రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా శాగంటి శైలజ



నియామకపత్రం అందుకుంటున్న శైలజ

ఆత్మకూరు(ఎం): తెలంగాణ మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ గెజిటెడ్ అధికారుల సంఘం రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రానికి చెందిన శాగంటి శైలజను నియమిస్తూ మంగళవారం తెలంగాణ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం సెంట్రల్ అసోసియేషన్ అధ్యక్షుడు ఏలూరి శ్రీనువాస రావు, ఎన్నికల అధికారి దీపారెడ్డి నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళా శిశు సంక్షేమ శాఖ గెజిటెడ్ అధికారుల సమస్యల పరిష్కారానికి కృషి చేయనున్నట్లు తెలిపారు.